



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శనివారం | 14 జూన్ 2025 | పేజీలు 8




- చంద్రబాబు సంకల్పం.. విద్యాభివృద్ధికి లోకేష్ ఆశయం
- తల్లికి వందనం పథకం కింద రూ.15 వేల సాయం
- తల్లుల ఖాతాల్లోకి 13 వేలు, పాఠశాల అభివృద్ధికి రూ.2 వేలు
- తల్లితండ్రుల నుంచి సీఎం, మంత్రులకు కృతజ్ఞతల వెల్లువ

## 'తల్లికి వందనం'

# చదువుకు మార్గదర్శనం

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమూల్యమైన మార్పులకు నాంది పలికింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రూపొందించిన ఈ పథకాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమర్థంగా అమలు పరుస్తున్నారు. తాజాగా ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.15,000 చొప్పున నిధులు విడుదల చేయగా, ఇందులో రూ.13,000 తల్లి ఖాతాలోకి, మిగతా రూ.2,000 పాఠశాల అభివృద్ధికి కేటాయించడం రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకం కలిగిస్తోంది. ఈ పథకం వల్ల తల్లిదండ్రులలో విద్యపై నమ్మకం పెరిగింది. పిల్లల చదువు కోసం తల్లిని నేరుగా ఆదరించటం చరిత్రాత్మకం. ఇది చదువుకు ప్రోత్సాహమే కాదు, పాఠశాలలకు ప్రాణవాయువుగా మారింది. విద్యార్థి స్కూల్‌కు వచ్చే వాళ్లయితేనే తల్లి ఖాతాలో డబ్బు పడే విధానాన్ని అమలు చేయడం వల్ల విద్యా హాజరు గణనీయంగా పెరుగుతోంది. పాఠశాల అభివృద్ధికి కేటాయించిన రూ.2 వేలతో బదలింపు బోర్డులు, టాయిలెట్లు, నీటి సదుపాయాలు, బల్లలు, లైట్లు వంటి మౌలిక వసతుల పెంపుదలకు ఊతమిస్తోంది. ఇది సాధ్యపడటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వమే కారణమని, ఆ నిర్ణయాన్ని కార్యరూపం దిద్దిన నారా లోకేష్ కృషి అపూర్వమని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. తల్లిని గౌరవించి, పిల్లల చదువుకు అండగా నిలవడమంటే ఇదేనని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. లోకేష్ అధికారంలోకి వచ్చిన నెలల వ్యవధిలోనే విద్యా రంగానికి ప్రాణం పోసారని, ఈ రీతిలో ప్రభుత్వ పాఠశాలలు మళ్లీ పూర్వవైభవాన్ని పొందుతాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. పథకం అమలులో పారదర్శకత, సమర్థత, హాజరుపై నిఘా, ఆన్‌లైన్ ట్రాకింగ్ ద్వారా ప్రభుత్వం పటిష్టంగా వ్యవహరిస్తుండటం పట్ల జనాల్లో విశ్వాసం కలుగుతోంది. చంద్రబాబు విధానాల విజనరీ శక్తి, లోకేష్ అమలు శైలి కలిసి చదువుకు బలమైన పునాది వేసినట్టు పాఠశాలల వద్ద సందడి చెబుతోంది. తల్లుల ముఖాల్లో వెలిగిన వెలుగు నేటి పాలన గొప్పతనాన్ని చాటుతోంది. తల్లుల బ్యాంకు అకౌంట్లోకి నిధులు జమ కావడంతో నవ్యాంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విద్యా మంత్రి నారా లోకేష్‌కు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.



# అభివృద్ధికి మరో ముందడుగు

### దర్శి అభివృద్ధి నాది.. ప్రజల అభివృద్ధి బాధ్యత మీదంటూ భరోసా

### సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ దర్శి నియోజకవర్గ అభివృద్ధికి మరో ముందడుగు అని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. శుక్రవారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నియోజకవర్గంలోని ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, ప్రజల సంక్షేమం మన ప్రభుత్వం పట్ల ఉన్న సానుకూలతపై పార్టీ నుంచి విడుదల చేసిన బుక్‌లెట్‌ను చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది కాలంలో మీరంతా కష్టపడుతున్నారు, మీ కష్టాన్ని నేను చూస్తున్నాను. మనం ఇచ్చిన హామీలను కూడా ఒక్కొక్కటి అమలు చేద్దాం. సంక్షోభంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు మనం వెనుకాడబోమన్నారు. ప్రతి ఇంటికి వెళ్లండి, ఏడాది పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ చేయండి. సంక్షేమం అభివృద్ధి ప్రజలకు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలని డాక్టర్ లక్ష్మిని కోరారు. కూటమి ప్రభుత్వ పథకాల అమలుపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని గట్టిగా తిప్పి కొట్టాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఆనందంగా ఉండటమే మన లక్ష్యమని వివరించారు. బుక్‌లెట్‌లో ఈ ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి చూసి చంద్రబాబు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ చంద్రబాబు కి తల్లికి వందనం పథకాన్ని సంక్షోభంలో కూడా ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసినందుకు తల్లుల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రతి కుటుంబంలోని తల్లుల్లో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు

మిగతా 3లో

# ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసు

- జగన్ పొదిలి పర్యటనలో ఘటనపై వివరణ ఇవ్వాలి
- అడుగడుగునా శాంతిభద్రతలకు భంగం
- పోలీసుల మార్గదర్శకాలు ఉల్లంఘించిన కార్యకర్తలు
- స్టెరైల్ జోన్‌లోకి బలవంతంగా ప్రవేశం
- దాడికి పాల్పడి, చెప్పులు, రాళ్లు విసిరారని వెల్లడి
- తక్షణమే వివరణ ఇవ్వాలి: ఎస్పై వేమన



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి పట్టణంలో జరిగిన సంఘటనలకు సంబంధించి దర్శి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పోలీసులు నోటీసు జారీ చేసినట్టు ఎస్పై వేమన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పొదిలి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లకు సంబంధించి ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికీ, శాంతిభద్రతలకు భంగం కలిగించినట్లు గుర్తించామని పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పొదిలిలోని ఎస్.వి.కె.పి డిగ్రీ కాలేజ్ వద్ద హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి, 200 మీటర్ల స్టెరైల్ జోన్ ఏర్పాటు, ఒకే విఐపి కాన్వాయ్, ఒక బస్సు మాత్రమే అనుమతి వంటి సూచనలను బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి స్పష్టంగా తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు పోలీసుల మార్గదర్శకాలు పాటించాలని కూడా సూచించామన్నారు. అయితే, పర్యటన రోజున పోలీసుల మార్గదర్శకాలు ఉల్లఘించినట్టు తెలియజేశారు. పార్టీ కార్యకర్తలు స్టెరైల్ జోన్‌లోకి బలవంతంగా ప్రవేశించి బారికేడ్లను తొలగించారు. అనేక వ్యక్తిగత వాహనాలు అనుమతి లేకుండానే హెలిప్యాడ్

మిగతా 3లో



# 17న పర్చూరులో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మార్కెట్ యార్డులో ఈనెల 17న ఉదయం 10 గంటలకు నల్లబర్లీ పొగాకు కొనుగోలును అధికారికంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మంత్రులు గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, సోషల్ వెల్ఫేర్, వికలాంగుల శాఖ మాత్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు పొగాకు కొనుగోలు ప్రారంభించి, కేంద్రాన్ని సందర్శించనున్నారు. ఇందుకోసం మార్కెటింగ్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. పొగాకు కంపెనీలు నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపద్యంలో ఈనెల 7న శుభముహూర్తాన కొనుగోలు కేంద్రాన్ని

మిగతా 3లో

- హాజరు కానున్న మంత్రులు అచ్చెన్న, గొట్టిపాటి, అనగాని, డోలా, ఎమ్మెల్యే ఏలూరి
- పటిష్ట ఏర్పాట్లు చేస్తున్న వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com



# దొంగపత్రాలతో ఇంటి కబ్జాపై ఫిర్యాదు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గత వైసిపి ప్రభుత్వంతో బాపట్ల పట్టణం లో ఉన్న మా ఇంటిని తప్పుడు వీలునామాతో ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ ద్వారా స్వాధీన బతుకుతున్నారని ఫిర్యాదురాలు మువ్వల శ్రీనివాసరావు భార్య ఎస్ సుహాసిని శుక్రవారం బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు నరేంద్ర వర్మ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో కలసి వినతిపత్రం అందించారు. వారు ఇచ్చిన అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సంబంధిత జిల్లా రిజిస్ట్రార్ కు సిఫార్సు చేశారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మువ్వల శ్రీనివాసరావు దంపతులు మాట్లాడుతూ బాపట్ల పట్టణంలోని మా ఇంటిని అన్ రిజిస్టర్ వీలునామా డాక్యుమెంట్ నెంబర్ 2509/2019 ను ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ ప్రకారం కృష్ణాజిల్లా కంకిపాడు సుప్రిజిస్టర్ ఆఫీసులో చేయించు కున్నారని రిజిస్ట్రేషన్ సమయంలో అన్ రిజిస్టర్ వీలునామా నిజమైన పత్రాలు బాపట్ల సివిల్ కోర్టులో ఉన్నాయని. ఇప్పటి బాపట్ల జిల్లా రిజిస్టర్ 2019లో కృష్ణాజిల్లా రిజిస్టర్ గా విధులు నిర్వహించారని వారిని వివరాలు కోరగా ఏ కాగితాలు చూడకుండా లింక్ డాక్యుమెంట్స్ చూడకుండా రిజిస్ట్రేషన్ జరిగిందని రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. ఆ రిజిస్ట్రేషన్ కి సంబంధించిన ఇంటిని నిషేధిత జాబితాలో ఉంచి విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏ వీలునామాతో రిజిస్టర్ చేశారో రిపోర్టు ఇప్పించాలని ఎమ్మెల్యేను విన్నవించుకున్నామని తెలిపారు. సెక్షన్ 81, 82(డి) ఆఫ్ టి రిజిస్ట్రేషన్ యాక్ట్ 1908 ప్రకారం విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తప్పకుండా మీ సమస్యను చట్టపరిధిలో పరిష్కరించి మేలు చేస్తామని హామీ ఇచ్చారని మువ్వలా తెలియజేశారు.

## ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే నరేంద్రవర్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. స్థానిక సూర్యలంక రోడ్డు లోపల తన కార్యాలయంలో పట్టణంలోని ప్రజల నుండి శుక్రవారం వినతులు స్వీకరించారు. ఈ వెనతులపై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల కోసం వృద్ధులు వికలాంగులు వితంతువులు వచ్చారని, ఉద్యోగాల కోసం యువత, సమస్యల పరిష్కారం కోసం వివిధ విభాగాల ఉద్యోగులు, విద్య వైద్యం సాయం కోసం సామా న్యు లు తాము ఎదుర్కొంటున్న కష్టాల నుండి గట్టెక్కె ందు కు బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు. అం దరి నుండి వినతులు ఫిర్యాదులు స్వీకరించి సం బం ధిత అధికారులతో మాట్లాడి ఆయా సమ స్యల ను త్వరగా తిను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## శ్రీ రామస్తూపం నిర్మాణానికి సిమెంట్ వితరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: శ్రీరమ్యం ఫౌండేషన్ సింగరకొండలో నిర్మిస్తున్న శ్రీరామనామస్తూప నిర్మాణం కొరకు రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ ఆధ్వర్యంలో రొటేరియన్ పువ్వాడ రామ కోటేశ్వరరావు సౌజన్యంతో 50 బస్తాల సిమెంట్ వితరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. 50 బస్తాల సిమెంట్ కు అవసరమైన 15 వేల రూపాయల చెక్కును స్థానిక రోటరీ కార్యాలయంలో ఫౌండేషన్ ఛైర్మెన్ స్వర్ణ సుబ్బారావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీరయ్య సెక్రటరీ చుండూరి మురళీ సుధా కర్రావు, మలాది శ్రీనివాసరావు, పువ్వాడ రామకోటేశ్వరరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, అళహరి హరి ప్రసాదు, బోజనపల్లి సత్యనారాయణ, తమ్మన శ్రీనివాసరావు, అంజాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడిన యువకుడు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : విజయవాడ నుండి చెన్నై వెళ్తున్న పినాకిని ఎక్స్ప్రెస్ బాపట్ల రైల్వే స్టేషన్ పరిధిలో పెదనందిపాడు ఫ్లైఓవర్ చాకలి పాలెం రైల్వే గేట్ మధ్యలో బీహార్ రాష్ట్రం ముజాఫర్పూర్ జిల్లా గై ఘాట్ నియోజకవర్గం లోని లక్ష్మణ్ నగర్ ప్రాంతానికి చెందిన వివేక్ కుమార్ యాదవ్ (31) మెట్ల మార్గం లో కూర్చుని ప్రయాణిస్తుండగా రైలులో నుంచి జారిపడి గాయాలపాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఆర్పిఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి 108 కి ద్వారా క్షతగాత్రుడును బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజన ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఏరియా ఆసుపత్రి వైద్యుడు. ఆర్పిఎఫ్ ఎస్ఐ మనోజ్ కుమార్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ బిఆర్ వెంకటేశ్వర్లు, ఆర్పిఎఫ్ కానిస్టేబుల్ తులసి దాస్, లైన్ కీమాన్ సైదులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యం పంపిణీ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఈ విద్యా సంవత్సర ప్రారంభం నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. వెలిగండ్ల మండలం పందువ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి గౌదగట్ల బాలకృష్ణ సందర్శించి సన్నబియ్యంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోన ప్రతాప్ కుమార్, తగరం ఇమ్మానుయేలు, గోన వెంకటయ్య, గోన దేవ, తగరం సురేష్, ప్రసాద్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ విక్రయాలపై విస్తృత తనిఖీ



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: నవోదయం 2.0 లో భాగ ంగా జిల్లా ఇన్చార్జ్ ప్రొబిషన్ , ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు సారా రహిత గ్రామాలే లక్ష్యంగా బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని స్టువర్టుపురం బేతపూడి వెదుళ్ళపల్లి సిబ్బందితో కలిసి నాటు సారాయి తయారీ విక్రయాలపై తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారా రహిత గ్రామాలే లక్ష్యంగా పాత నాటు సారా ముద్దాయిలను, పిడిఎఫ్ ముద్దాయిలను కలసి వారి ప్రస్తుత కార్యకలాపాలు జీవనోపాధి వివరాలు తెలుసుకొని భవిష్యత్తులో నాటు సారా కార్యకలాపాలు చేయ వద్దని అలా చేసిన ఎడల మరింత కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశామన్నారు. కార్యక్రమంలో సారా నియంత్రణ కమిటీ సభ్యు లు బాపట్ల మండల తహసిల్దార్ షేక్ సలీమా, ఏటీఎం వెలుగు ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్ పాల్గొన్నారని తెలిపారు. తనిఖీలలో ఎస్ టి ఎఫ్ మంగళగిరి ఇన్స్పెక్టర్ బాల నరసింహం, ఒం గోలు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్లు రామారావు, నరహరి, బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పాలపర్తి గీతిక, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ మౌనిక, ఈ ఎస్ టి ఎఫ్ బాపట్ల సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివా సరావు, వెదుళ్ళపల్లి సిబ్బంది, స్టువర్టుపురం బేత పూడి ఎద్దులపల్లి గ్రామ విఆర్వోలు పాల్గొ న్నారు అని తెలిపారు. తదుపరి నలుగురు పాత నాటు సారా ముద్దాయిలను 129, ఒక ముద్దా యిని 128 పిఎన్ఎస్ఎస్ ప్రకారం బాపట్ల మండల తహసిల్దార్ వద్ద బైండోవర్ చేశామన్నారు.

## వేటకు సిద్ధమవుతున్న పడవలు







నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాలలో 2025 సంవత్సరం ఏప్రిల్ 15వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు (61రోజులపాటు) తూర్పు బంగాళా ఖాతం సముద్రంలో మర మరియు మోటార్ (యాత్రిక) పడవల ద్వారా చాపల వేట చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్ టి సంఖ్య 129 ప్రకారం సముద్రజలాలలో వేట నిషేధం నిబంధన ప్రకారం మత్స్యకారులు ఈ 61 రోజులపాటు వేట నిషేధ కాలము ఖచ్చిత ంగా అమలు చేశారని ఫైబర్ బోట్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు నాయుడు గోపాలకృష్ణ (గోపి) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వేట నిషేధ సమయంలో బోట్లని హార్బర్లో నిలుపుదల చేసి బోట్లు రిపేర్లు మరి యు వలల రిపేర్లు చేసుకున్నారని ఆయన తెలియజేశారు. ఈనెల 15వ తేదీ నుండి బోట్లన్నీ సముద్రంలోకి వేడకి బయలుదేరుతాయని గ్రామ దేవత మొగధారమ్మ తల్లి ఆశీస్సులతో, తల్లి చల్లని దీవెనలతో సీజన్ మొదట్లో సముద్రంలో వేటకు అడుగుపెడుతున్న మత్స్యకారులందరికి భగవం తుని ఆశీస్సులు ప్రసాదించి మంచి సంపద దొరకాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.

## మండల వ్యవసాయాధికారిగా విజయ్‌కుమార్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన వ్యవసాయాధికారిగా డి.విజయ్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీక రించారు. కొండెపిలో పనిచేస్తూ బదిలీపై ఉలవపాడుకు వచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం వర్తిం చేందుకు మండలంలోని ప్రతి రైతు ఆధార్ కార్డుతో వారి పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రం నందు గ్రామవ్యవసాయ సహాయకులచే ఈకెవైసీ చేయించుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం వ్యవసాయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



## ఎన్ఎస్‌పి కాలువ స్థలం మెరక, చదును

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం లోని ఎన్నెస్పీ కాలువ కట్ట బాధితుల నివేశన స్థలం చదును చేసేందుకు మెఘా ఇంజనీరింగ్ కంపెనీ ప్రతినిధులు ముందుకొచ్చారు. కార్పోరేట్ సామాజిక బాధ్యతగా కాలువ కట్టబాదితులు మొత్తం 75 మందికి గాను ఒక్కొక్కరికి రెండు సెంట్ల చొప్పున సింగరకొండ వద్ద స్థలం కేటాయిస్తూ తహసీల్దార్ జీ. శ్రీచరణ్ ప్రణాళికలు సిద్ధం చేశారు. వీరి నివేశన స్థలాల కోసం శింగరకొండపాలెం సమీపంలోని అద్దంకి కొండ దిగువన సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించారు. ఆమేరకు శుక్రవారం ఉదయం సదరు స్థలంలోని గుంతలు పూడ్చి చదును చేసేందుకు యంత్రాల తో సహా సంఘటనా స్థలానికి వచ్చారు. పురపాలక కమిషనర్ రవీంద్ర, వీఆర్వో భాషా, మెఘా కంపెనీ ప్రతినిదులు పాల్గొని చదునుచేసే పనులు ప్రారంభించారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని కడవకుదురు గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్స కల్యాణం శుక్రవారం అలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కల్యాణంలో కులమతాలకు అతీతంగా గ్రామంలోని అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## దేవస్థానాల కార్యనిర్వహణాధికారిగా అనిల్‌కుమార్



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకే శ్వర స్వామి వారి ఉభయ దేవా లయాల కార్యనిర్వహ ణాధికా రిగా అనిల్ కుమార్ ఉద్యోగ బాధ్యతలు శుక్రవారం స్వీకరిం చారు. అనిల్ కుమార్ జొన్నవాడ కామాక్షమ్మ దేవాలయ ంకారిగా పనిచేస్తూ త్రిపు రాంతకం ఉభయ దేవాలయాల కార్య నిర్వాహణాధికారిగా బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ కార్యనిర్వహ ణాధికారిగా పనిచేసిన రజనీకుమారి యధావిధిగా ఒంగోలు ప్రాంతానికి బదిలీ అయినట్లు సమాచారం.

## 17న పర్చూరులో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం

**మొదటి పేజీ తరువాయి** ప్రారంభించారు. 17 నుంచి పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్క్‌ఫెడ్ యుద్ధప్రాతిపదికన విస్తృత ఏర్పాట్లు చేసింది.

### మంత్రి అచ్చెన్నతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

పొగాకు కొనుగోలు సంబంధించి విధివిధానాలపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సెక్రటేరియట్‌లో సమావేశంలో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు కీలక ఆదేశాలు ఇచ్చారు. తొలిసారి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బర్లీ పొగాకు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ఎక్కడ లోపాలు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు ప్రధానంగా గోడౌన్ సామర్థ్యం, నిల్వ ప్రక్రియ, హమాలీల నియామకం, ఏజెన్సీలు, ఆన్‌లైన్ టోకెన్ విధానం, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసు

**మొదటి పేజీ తరువాయి** వరకు వచ్చాయి. పట్టణంలో శాంతియుతంగా ఉన్న ఇతర పార్టీల కార్యకర్తలపై దాడికి యత్నించి, చెప్పులు, రాళ్లు విసిరారు. పోలీసులను గాయపరచడం, విధులకు ఆటంకం కలిగించడం, వీఐపి కాన్వాయ్ దారిని మూసివేయడం వంటి చర్యలు జరిగాయి. పొగాకు బోర్డులోకి బలవంతంగా ప్రవేశించి, బేళ్ళను తొక్కి ఆస్తి నష్టం కలిగించినట్టు తెలియజేశారు. పోలీసుల సూచనలు తెలిసినప్పటికీ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించి, చట్టాన్ని అతిక్రమించిన కార్యకలాపాలను అడ్డుకోలేకపోయారని నోటీసులో పేర్కొన్నారు. ఈ సంఘటనలకు బాధ్యత వహించాల్సిన స్థాయిలో ఉన్నందున, ఆయనపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని పోలీసులు కోరారు. తక్షణమే వివరణ ఇవ్వాలని నోటీసులో స్పష్టం చేశారు.

## అభివృద్ధికి మరో ముందడుగు

**మొదటి పేజీ తరువాయి** తీసుకువెళ్లేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. వెంకటాచలంపల్లి టు దొనకొండ డబుల్ రోడ్డుకు అవసరమైన రూ.50 కోట్ల నిధులు, దర్శిలోని ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూలు నిర్మాణం పనులు తిరిగి పునః ప్రారంభించడం, గ్రామాలలో అంతర్గత రోడ్లు, అభివృద్ధి, రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా సీఎం చంద్రబాబుతో డాక్టర్ లక్ష్మి చర్చించారు. చంద్రబాబు ఇచ్చిన భరోసా తనకెంతో ఆనందంగా ఉందని, ఏడాది కూటమి ప్రభుత్వ పాలన ప్రజలలో సంతృప్తినిస్తుందని ధన్యవాదాలు తెలియజేశారు.



## ప్రమాదానికి గురైన బాలుడు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీలోని శ్రీనివాస్ హేచరీలో మైనర్ బాలుడైన ఓ కార్మికుడు తీవ్రంగా గాయపడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కార్మికుడి స్వస్థలం అనకాపల్లి జిల్లాలోని పాయకరంపల్లి మండలం ఈదటం గ్రామం కార్మికుడి పేరు నెమల తేజ తాతారావు 16 సంవత్సరాలు పదవ తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవులు కావడంతో తన స్నేహి తుడు పనిచేస్తున్న శ్రీనివాస హేచరిలో మే నెలలో వచ్చాడు. హేచరిలో రొయ్య పిల్లలు పెంచే ట్యాంక్ క్లీన్ చేయుటకు నిచ్చెన వేసుకుని యాసిడ్ బకెట్‌తో నిచ్చెన మీద దిక్కుతూ ఉండగా నిచ్చెన పై నుండి కిందపడి తలకు బలమైన గాయమైంది. యాసిడ్ కళ్ళల్లో పడి కళ్ళు బాగా మంటలుగా ఉండటంతో హేచరీ సిబ్బంది పంట వారి పాలెం ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రిలో చూపించారు. ఫిర్యాదుని స్వగృహం చేర్చారు. అక్కడ హాస్పిటల్లో చేర్చగా చికిత్స జరిగింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఉలవపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు కార్మిక శాఖ అధికారి శుక్రవారం హేచరీని తనిఖీ చేశారు. చట్టానికి విరుద్ధంగా హేచరీలో ప్రమాదకరమైన పనులు చేయిస్తున్నారేమోనని తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# చెంచుల జీవనస్థితిగతులను అధ్యయనం చేయాలి

### 15 నుంచి 30 వరకు ధర్తి అబా అభియాన్ అవగాహన, ప్రయోజన సంతృప్తి శిబిరాలను నిర్వహించాలి

### వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలో చెంచు హాబిటేషన్స్‌లో ఈనెల 15 నుండి 30వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ధర్తి అబా అభియాన్ అవగాహన, ప్రయోజన సంతృప్తి శిబిరాలను నిర్వహించి ఆ చెంచు హాబిటేషన్స్‌లో నివసిస్తున్న చెంచుల జీవనస్థితిగతులను పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా వర్చువల్‌గా ఐటిడిఏ పిఓ, విద్య, వైద్య, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ, ఆర్‌డబ్ల్యూఎస్, జిల్లా ఐటిడబ్ల్యుఓ తదితర శాఖల అధికారులతో సమావేశమై కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా పరిధిలోని



చెంచు హాబిటేషన్స్‌లో ఈ నెల 15వ తేదీ నుండి 30 వతేదీ వరకు ధర్తి అబా అభియాన్ అవగాహన, ప్రయోజన సంతృప్తి శిబిరాలను నిర్వహించి చెంచుల జీవన పరిస్థితులను అధ్యయనం చేసి పూర్తి స్థాయిలో నివేదిక తయారు చేయుటకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ నెల 15వ తేదీ నుండి 30 తేదీ వరకు రోజుకొక హాబిటేషన్‌లో సంబంధిత శాఖల అధికారులు గ్రామ సభలు నిర్వహించి వారికి ప్రభుత్వ పరంగా అందుతున్న పథకాల అమలు తీరును, వారి అవసరాలను అధ్యయనం చేసి పూర్తి స్థాయిలో శాఖా పరంగా హాబిటేషన్ వారీగా నివేదికలు తయారు చేసేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్, శ్రీశైలం చెంచు ప్రాజెక్ట్ పిఓను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఐటిడిఏ అధికారి వరలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వరరావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఆర్ డబ్ల్యూ ఎస్ఎస్ఈ బాల శంకరరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, పంచాయతీ రాజ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## క్షతగాత్రులను పరామర్శించిన దామచర్ల, కందుల

ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసీపీ అధినేత జగన్ పొదిలి పర్యటనలో నల్ల బెలూన్లు, ప్లకార్డులతో మహిళల శాంతియుత నిరసన తెలుపుతున్న వారిపై వైసీపీ మూకల రాళ్ల దాడిలో గాయపడిన వారిని శుక్రవారం రాత్రి ఒంగోలు నగరంలోని వెంకటరమణ హాస్పిటల్‌లో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ జగన్ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. మహిళలను కించపరిచిన జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



## 15న సిపిఐ జనరల్ బాడీ సమావేశం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం సిపిఐ కార్యాలయ ఆవరణలో సిపిఐ జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశాన్ని మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ మహాసభల్లో చేసిన తీర్మానాలను ప్రభుత్వం వెంటనే మండలంలో అమలు చేయాలని రామయ్య కోరారు. 15న జరిగే జనరల్ బాడీ సమావేశానికి సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని రైతు సమస్యలపై మండల సమస్యలపై అనేక విషయాలపై ఈ జనరల్ బాడీలో చర్చించడం జరుగుతుందని అందుకు మండల ప్రజలంతా ఈ సమావేశానికి హాజరై కార్యకర్తలు, నాయకులు కార్మికులు అంతా 15వ తేదీన ఈ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని రామయ్య కోరారు. ఈ సమావేశంలో మల్లికార్జున రావు, పవన్ కుమార్, తిరుమలయ్య, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.






## ప్రైమ్ మోటర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని ఉడ్ కాంప్లెక్స్ నందు టీవీఎస్ వారి నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైమ్ మోటార్స్ షాప్‌ను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. ముందుగా నిర్వహకులు ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. అనంతరం షాపు ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వ్యాపారం దిన దిన అభివృద్ది చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాపు నిర్వహకులు, టిడిపి నేతలు ఉన్నారు.

## ఈకెవైసిపై రైతులకు అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల-3 రైతు సేవా కేంద్రానికి మండల వ్యవసాయ అధికారి తనిఖీ చేసి అన్నదాత సుఖీభవ పథకం ఈ కేవైసి గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. అలాగే మండలంలోని రైతులందరు రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్ళి ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ తెలిపారు. ప్రభుత్వం రైతులకు వ్యవసాయంలో పెట్టు బడి సాయం కొరకు ఈ పథకం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతా నందు నగదు జమ చేయడం జరుగుతుంది. కాబట్టి రైతులు తమ ఆధార్ కార్డు తీసుకొని రైతు సేవా కేంద్రాలలో ఈ కేవైసీ చేపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలలోని చిన్నగంజాం సోపిరాల రైల్వే గేటు సమీపంలో రైలు నుండి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. చీరాల జీఆర్పి ఎస్సై కొండయ్య తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నగంజాం సోపిరాల రైల్వే గేటు సమీపంలో రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడటంతో బలమైన గాయాలై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని వయస్సు 30 సంవత్సరాల ఉంటుందని, అతని కుడి చేతి షోల్డర్ మీద విజయలక్ష్మి అనే పచ్చబొట్టు కలదు.మృతదేహాన్ని చిరాల ప్రభుత్వ అసుపత్రికి తరలించామన్నారు. ఇతని గురించి ఆనవాళ్ళు తెలిసిన వాళ్ళ చీరాల జి.ఆర్.పి ఎస్ఐ కొండయ్య 9440627646 సంప్రదించాలన్నారు.

**ONGOLE MUNICIPAL CORPORATION**

**E-Procurement Tender Notice No. - 336 to 365/2025-26, Dt. 13-06-2025**

| | | 336 to 344 / 2025-26 | 345 to 365 / 2025-26 |
|---|---|---|---|
| 1. | Number of Works | 9 | 21 |
| 2. | Total value of works | Rs. 66.30 Lakhs | Rs. 327.71 Lakhs |
| 3. | Download Start Time | 14.06.2025 @ 4.00 PM | 14.06.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | 20.06.2025 @ 4.00 PM | 28.06.2025 @ 4.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph. : 98499 06599

Executive Engineer,
Ongole Municipal Corporation.

# కుప్పడం పట్టు చీరలకు జాతీస్థాయి గుర్తింపు

- ఓడిఓపి కింద అవార్డు ప్రదానం
- ఢిల్లీలో అవార్డు అందుకోనున్న బాపట్ల కలెక్టర్ జె.వెంకటమురళి
- చీరాల కుప్పడం చీరకు ప్రాచుర్యం



సూర్య ప్రతినిధి బాపట్ల: చీరాల కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించనుంది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి) కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెల 14వ తేదీన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగునుందని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి న్యూ ఢిల్లీలో అందుకోనున్నారు.సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్ లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల కుప్పడంకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది.చేనేత వృత్తినే నమ్ముకుని వందలాది చేనేత కుటుంబాలు బాపట్ల జిల్లా చీరాల పేరాలలో కొన్నేళ్లుగా జీవనం సాగిస్తున్నాయి. సంప్రదాయ మగ్గాలపై చేనేత కార్మికులు కష్టపడి నేసిన కుప్పడం చీరలకు ఒకప్పుడు ఎంతో డిమాండ్ ఉండేది. యంత్రాల జోరబాటుతో కుప్పడం చీరల ఉత్పత్తి సన్నగిల్లిందని కార్మికులు ఆందోళన చెందుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చేనేతల ఆశలు పునర్జీవం పోసుకున్నాయి. అలనాటి స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీజీ ఇచ్చిన పిలుపు అందుకున్న చీరాల పేరాల చేనేత కార్మికులు విదేశీ వస్త్రాలను వ్యతిరేకించడంలో ప్రధానపాత్ర పోషించారు. నేత వస్త్రాల ఉత్పత్తులకు చీరాల క్షీరపురిగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏడాది జనవరి 9వ తేదీన కేంద్ర బృందం సభ్యులు ఇష్ దీప్, డాక్టర్ దివ్యడింగ్రా క్షేత్రస్థాయి పరిశీలనపై బాపట్ల చీరాలలో పర్యటించారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కుప్పడం చీరల ప్రదర్శనను కేంద్ర బృందం సభ్యులు, జిల్లా కలెక్టర్ కలిసి పరిశీలించారు. ఆ సమయంలోనే చీరాలలో చేనేత వస్త్రాలైన కుప్పడం చీరల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై కేంద్ర బృందానికి కలెక్టర్ నివేదిక అందజేశారు. పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం చీరాల కుప్పడం చీరలకు ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద గుర్తింపునిస్తూ జాతీయస్థాయి అవార్డును ప్రకటించింది. జాతీయ స్థాయి అవార్డును జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి జులై నెల 14వ తేదీన అవార్డును అందుకోనున్నారు.



## కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: బ్రహ్మోత్సవాల శోభతో వెలుగులు నింపుతున్న పట్టణంలోని శ్రీ మదన వేణుగోపాలస్వామి ఆలయంలో ఇనిమెర్ల మాజీ సర్పంచ్ నల్లబోతుల తిరుపాలు కుమారుడు తెలుగుదేశం పార్టీ ఇనిమెర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు – కళ్యాణి కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆరాధన అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం పలికారు. అనంతరం వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలందరూ కుటుంబ సమేతంగా స్వామివారి కృపకు పాత్రులవ్వాలని ఆకాంక్షించారు.

## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం




అద్దంకి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకుని చదువుకునే ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు "తల్లికి వందనం పథకం" రూ.15,000 చొప్పున వారి వారి ఖాతాల్లో జమ చేయడంతో శుక్రవారం అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిత్రపటాలకు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక నేతలు కలసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' అమలు చేస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకు అమ్మఒడి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఇస్తోంది. అంటే గత ప్రభుత్వంకంటే 24,65,199 మందికి అదనంగా వర్తింపచేసి చంద్రబాబు నాయుడు సంక్షేమ, అభివృద్ధి రెండు కళ్ళులా సుపరిపాలనలో మొదటి అడుగు నాంది పలికారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, మోషే, మాధ్యూస్, రవి, బడావలి, ఆదినారాయణ, ప్రసాద్, తిమోతి, చినబాబు, అనీల్, మహేష్, శ్రీను, మంగయ్య, ఉస్మాన్, కాలేషా, రామారావు, ఉదయ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా పని చేస్తూ బదిలీపై వెల్లుచున్న అరుణ కుమారి ,షేక్ షిమాన్ ను యాజలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామర్ల సూర్యనారాయణ శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాఘవయ్య ,పుప్పాల సాంబశివ రావు ,గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకల్లో తెదేపా శ్రేణులు



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు పట్టణంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన శ్రీ మదన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇచ్చేలా తెలుగు దేశం పార్టీ పాలన ఉంటుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ఈవో గిరిరాజు నరసింహ బాబు, టిడిపి మండల సీనియర్ నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), తిరివీధి జనార్ధన్ రావు, మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు, దారపనేని కామేశ్వరరావు, సంధిరెడ్డి హరిచంద్ర ప్రసాద్, పసుపులేటి నారాయణ, రాగిపాటి కృష్ణయ్య, రాగిపాటి రమేష్ తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. పట్టణ వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ ఉత్సవాల్లో టీడీపీ నేతల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## తల్లికి వందనంపై విషప్రచారం తగదు

### రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి అర్వపల్లి అంజనేయులు



బల్లికురవ, మేజర్‌న్యూస్: ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇస్తుంటే కడు పు మంటతో వైసిపి నేతలు తప్పుడు ప్రచా రాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి అర్వపల్లి అంజనేయులు అన్నారు.శుక్రవారం తల్లికి వందనం పథకంపై వైసీపీ నాయకుల విషపు ప్రచా రంపై అర్వపల్లి ఆంజనేయులు పత్రిక ప్రకటన విడుదల చేశారు.రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయం టూ వైసిపినేతలు దిగజారిడు మాటలు మాట్లాడుతున్నారని వైసీపీ పాలనలో రూ13 వేలు ఇచ్చారు అంటే అప్పుడు రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా తాడేపల్లి ప్యాలెస్కు చేరాయా అన్నారు.జగన్ పాలన లో42లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం ఇప్పుడు 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుందని కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద మధ్య తరగతి విద్యార్థులను వారి తల్లిదండ్రు లను జగన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా అని అంజనేయులు ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేర ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది అని తెలియజేశారు. రూ.2 వేలు లోకేష్ బాబు కొట్టేశారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై జగన్రెడ్డి సమాధానం చెప్పాలని చెప్పారు.నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజు నే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోందని సూపర్ సిక్స్ లో ని తల్లి కి వందనం అమలు చేయడంతో ఇప్పుడు జీర్ణించు కోలేక కడుపు మంటతో నే దీనిపై దుష్ప్రచారంకి దిగారు.దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఇటువంటి విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు.



## సామూహిక అక్షరభ్యాసం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పాతురు (తురకాపాలెం) అంగన్వాడీ సెంటర్ లో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్నారులకు సామూహిక అక్షరబ్యాసం నిర్వహించారు.గ్రామంలో చిన్నారుల తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలిమెంటరీ స్కూల్ టీచర్ ఎండి జహీర్,అంగన్వాడీ కార్యకర్తలు శాంతకుమారి, అనురాధ,బివి నాగలక్ష్మి, పద్మ,దేవకృప తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకానికి 492 మంది అనర్హులుగా గుర్తింపు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలో తల్లికి వందనం పథకానికి 492 మంది అనర్హులుగా గుర్తించి నట్లు ఎంపీడీవో సింగయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న తల్లికి వందనం పథకం యొక్క అనర్హుల జాబితాను శుక్రవారం ప్రకటించింది. అద్దంకి మండలంలో 5539 మంది విద్యార్థులను అర్హులుగా గుర్తించి వారి తల్లుల ఖాతాకు నగదును జమ చేయటం జరుగుతుందన్నారు. అనర్హులు గా గుర్తించిన 492 మంది విద్యార్థుల వివరాలను మరొకసారి పరిశీలించి ఈ నెలాఖరులోగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం సెక్టార్ పరిధిలోని ఇస్లాంపేట అంగన్ వాడి కేంద్రంలో అంగన్ వాడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంకు ఐసీడీస్ సూపర్వైజర్ ఎం.నాగమల్లేశ్వరి ,ఎంపీపీ స్కూల్ ప్రదానోపాధ్యాయులు జి.రామారావు లు పాల్గొని చిన్నారులకు అక్షరబ్యాసం చేయించారు.ఈ సందర్భంగా నాగమల్లేశ్వరి మాట్లాడుతూ 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాలలోపు పిల్లల విధ్యను మెరుగుపరుచుటకు, అంగన్ వాడి సెంటర్లును బలోపేతం చేయుటకు అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి

## సూపర్ సిక్స్ హామీల అమలులో విఫలం
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి




ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పట్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. రమాదేవి వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు సుందరయ్య భవన్‌లో కూటమి ఏడాది పాలనపై ప్రచురించిన బుక్ లెట్‌ను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు, కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జీవీ కొండారెడ్డి, సయ్యద్ హనీఫ్, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావులతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా సపరిపాలన అందించినట్లు చెప్పుకుంటుందని, ప్రజలు అటువంటి సంతృప్తి వ్యక్తం చేయడంలేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. 56 శాతం ఓట్లతో అత్యధిక స్థానాలు దక్కుంచుకున్న టిడిపి మంచి సుపరిపాలన అందిస్తుందని ప్రజలు ఎదురు చూసారని తెలిపారు. కేంద్రంలో 400 సీట్లు ఆశించిన బిజెపి టిడిపి సీట్ల పై ఆధారపడి పరిపాలన చేయవలసిన పరిస్థితిలోకి నెట్టబడిందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్రానికి కావలసిన వనరులు రాబట్టుకోవడం, విభజన హామీలు అమలుకు కేంద్రంపై వత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజలు భావించారు. ఆచరణలో ఆ ప్రయత్నం జరగలేదన్నారు. సూపర్ సిక్స్ వంటి పథకాలు ఇంటింటికి అమలు చేస్తామని హామీ ఇచ్చి టిడిపి భారీ మెజారిటీ సాధించిందని, గత ప్రభుత్వం కంటే అధిక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ప్రజలు విశ్వాసం పెంచుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా వీటన్నింటిపై దృష్టి సారించి మహిళకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మాబు తదితరులు మాట్లాడారు.



## సంగమేశ్వర ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి
### కొండేపి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ డిమాండ్

పొన్నలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని సంగమేశ్వర ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలని కొండేపి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఎంతో చొరవతో ప్రాజెక్టుకు నాంది పలికితే నేటికీ అధోగతి లేకుండా పోయిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 3200 ఎకరాలు సాగునీరు మూడు మండలాలకు తాగునీరుస్తుందని నాటి వైసిపి ప్రభుత్వం కానీ నేటి టిడిపి ప్రభుత్వం గానీ ఈ ప్రాజెక్టు ఊసు ఎత్తటం లేదని ఇది చాలా బాధాకరం అన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి ప్రణాళికలో ఈ ప్రాజెక్టును చేర్చాలని కొండేపి శాసనసభ్యులు మంత్రి స్వామి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని సతీష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైసీపీలో ఉందనిఅవి త్వరలో బద్దలు కొడతామని సతీష్ తెలిపారు. వైసీపీ నుండి అనూహ్య చేరికలు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరతారని కాంగ్రెస్ బలోపేతానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని శ్రీపతి సతీష్ వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో టంగుటూరు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం: ఆర్‌ఎం వెల్లంకి శ్రీనివాసరావు





## ఘనంగా ఎస్‌బిఐ 70వ వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు
### నెల రోజులపాటు ఉచిత రక్తదాన శిబిరాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒంగోలు రీజనల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు అన్నారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 70 సంవత్సరాలు పూర్తి అవుతున్న శుభవేళ ఒక నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా శుక్రవారం ఒంగోలు రీజనల్ కార్యాలయంలో రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బ్యాంక్ ఉద్యోగులతో పాటు, ఖాతాదారులు, ఔత్సాహికులు వంద మందికి పైగా రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యాపార లావాదేవీలతో పాటు బ్యాంక్ సామాజిక కార్యక్రమాల్లో కూడా తనవంతు పాత్ర పోషిస్తుం దన్నారు. ఎన్నో సమాజసేవా కార్యక్రమాల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యం అవు తోందన్నారు. ఎన్నో ప్రాణాలను కాపాడే రక్తదాన ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడంతో పాటు తాము కూడా రక్తదానం చేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్న సంకల్పంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు వేదం రాజేష్‌బాబు, కె.రామారావు, ఆర్.బి.ఓ.హెచ్‌ఆర్ మేనేజర్ జే.ఎన్.వి.ఎస్ నళినీకాంత్, ఎస్.బి.ఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ట్రెజరర్ ఆదినారాయణ, డిప్యూటీ రీజనల్ సెక్రటరీ వి.శ్రీనివాసరావు, జోనల్ సెక్రటరీ సీహెచ్ శ్రీనివాసరావు, అవార్డ్ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్.ఆర్.సుధాకర రావు, బ్యాంక్ అధికారులు పి.బి చంద్రశేఖర్, కె.జానకి రామయ్య, కె.రాజశేఖర్ రెడ్డి, బ్యాంక్ ఉద్యోగులు, ఖాతాదారులు, ప్రజలు పాల్గొన్నారు.

చీఫ్ మేనేజర్లు వేదం రాజేష్‌బాబు, కె.రామారావు, ఆర్.బి.ఓ.హెచ్ ఆర్ మేనేజర్ ఏఎన్‌విఎస్ నళినీకాంత్, ఎస్.బి.ఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ట్రెజరర్ ఆదినారాయణ, డిప్యూటీ రీజనల్ సెక్రటరీ వి.శ్రీనివాసరావు, జోనల్ సెక్రటరీ సీహెచ్ శ్రీనివాసరావు, అవార్డ్ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్.ఆర్.సుధాకర రావు, జోనల్ సెక్రటరీ పి. వెంకటరెడ్డి, బ్యాంక్ అధికారులు పి.బి. చంద్రశేఖర్, కె.జానకిరామయ్య, కె. రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, డిప్యూటీ సీఎంపై అసభ్యంగా మాట్లాడిన వారిపై చర్యలు
### తాలూకా స్టేషన్‌లో జనసేన బృందం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లపై అసభ్య పదజాలంతో మాట్లాడిన అల్లూరుకి చెందిన మంచి కంటి గరిటారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం జనసేన బృందం కలిసి తాలూకా స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఐకి ఫిర్యాదును అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, 3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, జనసేన నాయకులు హల్చల్ జహీర్, కోటి, తదితరులు పాల్గొన్నారు.

## 19 వరకు పొదిలి రూరల్ ప్రభుత్వ మద్యం షాపు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు

పొదిలి, మేజర్‌న్యూస్: ఏపీ ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు పొదిలి రూరల్ మండలంలో ఒక మద్యం షాపు లైసెన్స్ మంజూరు కోసం ఈనెల 19 తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ఆన్‌లైన్‌లో కానీ ఆఫ్‌లైన్‌లో కానీ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ షేక్ ఆయేషా బేగం తెలిపారు. 21వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో డ్రా నిర్వహించడం జరుగు తుందన్నారు. దరఖాసుదారు లందరూ 21వ తేదీ ఉదయం 8 గంటలకు డ్రాలో పాల్గొనాలని ఆమె కోరారు.

## యోగాంధ్ర పోటీలో పొదిలి మున్సిపాలిటీ సత్తా



పొదిలి, మేజర్‌న్యూస్: యోగాంధ్రలో భాగంగా ఒంగోలులో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో పొదిలి మున్సిపాలిటీకి చెందిన బద్దిగం కావ్యశ్రీ మొదటి స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనేందుకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ నారాయణ రెడ్డి కేఎల్ నారాయణరెడ్డి నగర పంచాయతీ కార్యాలయానికి విద్యార్థిని పిలియించి ప్రత్యేకంగా అభినందిచ్చారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఎస్‌విఐటీ డైరెక్టర్ జక్కం రేణుకరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతిరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అమృత ఉచిత కంటి వైద్యశిబిరంలో 121 మందికి వైద్య పరీక్షలు



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో శుక్రవారం పొదిలి అమృత కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అమృత కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వరికుటి భరత్ 121 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 48 మందికి ఉచిత కంటి ఆపరేషన్ల కోసం సిఫార్సు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అమృత కంటి హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## యోగాంధ్ర ప్రదర్శనను విజయవంతం చేయాలి

### - పురపాలక కమిషనర్ రవీంద్ర



అద్దంకి, మేజర్‌న్యూస్: యోగాంధ్ర ప్రదర్శనను విజయవంతం చేయాలని పురపాలక కమిషనర్ డి. రవీంద్ర అన్నారు. దక్షిణ అద్దంకి మెప్మా కార్యాలయం వద్ద రిసోర్సు పర్సన్లతో శుక్రవారం సమావేశం జరిగింది. సీఈవో శ్రీలత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో శనివారం చేపట్టనున్న ప్రదర్శనలో ప్రజల్ని భాగస్వాముల్ని చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలన్నారు. ప్రతి రిసోర్సు పర్సన్ వారికి కేటాయించిన సచివాయాల్లో చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారిగా సంగమేశ్వరరెడ్డి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాం తకం మండల వ్యవసాయ శాఖ అధికారిగా బి.సంగమేశ్వర్ రెడ్డి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. త్రిపురాంతకంలో ఉన్న మండల వ్యవసాయ శాఖ అధికారిని నీరజ ఎర్రగొండపాలెం బదిలీపై వెళ్లారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం



నగరం, మేజర్‌న్యూస్ : నిజాం పట్నం 132/33కెవి ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం రేపు అనగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మండల కేంద్రమైన నగరంతోపాటు అన్ని శివారు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలిపారు.

## గుండెపోటుతో హెల్త్ సూపర్‌వైజర్ పిచ్చయ్య మృతి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న హెల్త్ సూపర్వైజర్ కల్లూరి పిచ్చయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ శుక్రవారం గుండెపోటుతో స్వర్గీయులైనారు. వైద్యాధికారులు డాక్టర్ స్వాతి కిరణ్, డాక్టర్ యాకోబ్, డాక్టర్ జయ కుమార్, డాక్టర్ హర్షవర్ధన్, చీరాల తాలూకా ఎన్జీవోస్ అధ్యక్షులు చింత శేషబాబు మరియు వైద్య సిబ్బంది, స్నేహితులు, బంధువులు కల్లూరి పిచ్చయ్య పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నూతన ఎస్సైగా జనార్ధన్




వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌కు శుక్రవారం నూతన ఎస్సైగా జనార్ధన్ బాధ్యతలు చేపట్టారు. ఆయన గుంటూరు జిల్లా నల్లపాడు నుండి వేటపాలెంకు బదిలీపై వచ్చారు. చీరాల రూరల్ పోలీస్ స్టేషన్, ఈపురుపల్లి ఎస్సైగా గతంలో పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేటపాలెం మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తదుపరి పోలీస్ సిబ్బంది జనార్ధన్‌కు అభినందనలు తెలియజేశారు.

## తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం నగదు జమ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లబండ సచివాలయంలో మొత్తము 973 మంది అర్హులు ఉంటే దాదాపు 850 మందికి తల్లికి వందనం పథకం అమలు అయింది. మిగిలిన వారు అనలిజిబుల్ లిస్టులో ఉన్నారు. వాటికి సంబంధించిన సర్టిఫికెట్ సచివాలయంలో అందజేసి ఈనెల 20 లోపు వచ్చే నెల ఐదులు తారీకున వారికి కూడా అందజేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి నల్లబండ బజారు ప్రజలు, పార్టీ అభిమానులు, టిడిపి కార్యకర్తల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూటమి జనరంజక పాలన: తూనుగుంట్ల





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అరాచక పాలన నుండి సంవత్సర కాలం క్రితం రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వనేత్రత్వం లో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర అభి వృద్ధి,ప్రజా సంక్షేమం ద్వేయంగా సుభిక్ష పాలన అందించే దిశగా జనరంజక పాలన చేస్తున్నదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.గురువారం రాత్రి మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా విజయోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి పాల్గొన్న నాయకులు,కార్యకర్తలకు అందించారు.ఈ సందర్భంగా సాయిబాబా మా ట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఏడాది పాలనలో రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తు న్నార న్నారు. ఎటువంటి అరాచకాలకు అవినీతికి తావు లేకుండా ప్రజలు గత ఎన్నికల్లో చంద్రబాబు నాయ కత్వం పట్ల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా రాష్ట్రం లో సుపరిపాలన అందిస్తున్నారని గుర్తు చేశారు. సమావేశంలో డొక్కు శ్రీనివాసరావులు, మండల మాజీ వైస్ ఎంపిపీ యద్ల జయశీలరా వు,కంభం సుధీర్,ఆదిన బసవపున్నయ్య, యార్లగడ్డ పాండురంగారావు, గాత్రం భావన్నారాయణ,సువ్వా బాబురావు పలువురు తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్పీ పాఠశాల విద్యార్థినీల అద్భుత ప్రతిభ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 2024-2025 విద్యా సంవత్సరంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు అన్ని రంగాలలో ప్రతిభను చాటారు. గిద్దలూరు మండలంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి 593 మార్కులు సాధించిన మొరసా ఖుషినీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షైనింగ్ స్టార్‌గా ప్రకటించి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయలు నగదు పారితోషికం అందచేయగా, ఇప్పటి వరకు ప్రకటించిన ట్రిపుల్ ఐటి సీట్ల ఫలితాల్లో ముగ్గురు విద్యార్థినులు షేక్ శబ్నం కౌసర్, షేక్ మిస్బా కౌసర్, షేక్ నీరకట్టు రియా వివిధ కాలే జీలలో స్థానం పొందారు. అలాగే ప్రభు త్వం ప్రకటించిన ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ ఫలి తాల్లో 6గురు విద్యార్థినిలు నక్కా రమ్యశ్రీ, ఎర్రమూరి షణ్ముఖి,వేశపోగు జాయిసి, ముసల అనూష, కుమ్మరి ధరణి,ఎంగనాంపల్లి ఉషశ్రీ సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున, నాలుగు సంవత్సరాలకు స్కాలర్షిప్ సాధించి విజయకేతనం ఎగురవేశారు. కార్యక్రమంలో విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను విద్యార్థినులను అభినందించి వారికి మొమెం టోలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు గిద్దలూరు మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ - 2 పోలా నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదల ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకొని ఉన్నత శిఖరా లు చేరుకోవాలని కోరారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మోడీ బాలు నాయక్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాలలోని భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాలలో కిమ్స్ హాస్పిటల్ కర్నూలు, బట్టు విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసమే గుండెఉచిత వైద్య శిబిరం గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఉచిత గుండె శిబిరాన్ని ఏర్పాటు చేసినటువంటి బట్టు విద్యాసంస్థ అధినేత బట్టు రమణారెడ్డిని అభినందించారు. ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం అజాగ్రత్తగా వ్యవహరిస్తారని వారికి అవగాహన కల్పించేందుకు తరచూ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో ప్రజలకు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహి ంచారు. వైద్యనిపుణుడు డా.జి.శ్యాంప్రసాద్ రెడ్డి ప్రజలకు బిపి, షుగర్, ఈసీజీ, 2డి ఎకో వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ప్రజలు విస్తృతంగా హాజరై సేవలు పొందారు. ఆరోగ్య సంబంధిత సమాచారం కోసం 91212 989 86, 79974 06440 సంప్రదించాలని తెలి యజేశారు. శిబిరం విజయవంతంగా నిర్వహించడంలో బట్టు సుధాకర్ రెడ్డి, రమణారెడ్డి, రిత్విక్ రెడ్డి, ఏరువా మల్లికార్జున రెడ్డి, షేక్ మాబు, మౌలాలి, చంటి కళాశాల సిబ్బంది మహబూబ్ బాషా, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమంలో భాగంగా న్యూజివీడు ఐఐటీ లో ప్రతిభకనబరచిన షేక్ రిహాన్,పదవ తరగతిలో మండల ఫస్టు మార్కులు సాధించిన సయ్యద్ అల్తాఫ్ కు శాలువా పూలమాలలతో ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.స్వీట్స్ తినిపించారు.ఈ కార్యక్రమంలో పఠాన్ అహ్మద్ బాష,మాజీ ఎంపీటీసీ షేక్ బాజి , షేక్ మస్తాన్ వలి (రిటైర్డ్ ఆర్మీ ) ,పఠాన్ కరిముల్లా, పఠాన్ మహబూబ్ ఖాన్, షేక్ జిలాని, షేక్ హాబీబ్, సయ్యద్ అన్వర్,షేక్ నబి ,రియాజ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్‌గా సాధారణ బదిలీల్లో భాగంగా ఫిబ్రవరి నెలలో గుడివాడ నుంచి గిద్దలూరుకు బదిలీపై వచ్చి 4నెలలుగా గిద్దలూరు పట్టణంలో విధులు నిర్వహిస్తూ అతి తక్కువ సమయంలో సాధారణ బదిలీలో భాగంగా పిడుగురాళ్ల పురపాలక సంఘంనకు విచ్చేయుచున్న మున్సిపల్ కమిషనర్ ఐ.శ్రీనివాసులుని మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, తెలుగు దేశ్యం పార్టీ నాయకులు, పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డిలు సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ విధులు నిర్వహించిన కమిషనర్ శ్రీనివాసరావు అందరి మనసులో ఒక మంచి అధికారిగా చిరస్థాయిగా నిలిచిపోయాడు. అలాగే నగర పంచాయతీ అప్ గ్రేడ్ అయి పురపాలక సంఘంగా కమిషనర్ హయాంలో ఎమ్మెల్యే కృషి వలన అప్గ్రేడ్ అయిందని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సచివాలయ సిబ్బందితో కానీ నగర పంచాయతీ సిబ్బందితో కానీ ఎవరితోనైనా గట్టిగా మాట్లాడి ఉంటే మనసులో ఏం పెట్టుకోకుండా నన్ను అన్యదా భావించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు లోక్కు రమేష్, చంద్రశేఖర్ యాదవ్, గడ్డం భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు గర్రె సుబ్బారావు, నగర పంచాయతీ సిబ్బంది, టపావళి ఆదిరెడ్డి, మౌలాలి, సచివాలయ సిబ్బంది మొదలైనవారు కమిషనర్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.

## తల్లికి వందనం.. తల్లి ఖాతాలకు నిధులు



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం తల్లిదండ్రుల్లో ఆనందం నింపింది. విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13వేలు, పాఠశాల అభివృద్ధికి రూ.2వేలు చొప్పున ప్రభుత్వం నిధులు జమ చేసింది. పామూరు మండల పరిధిలోని గ్రామాలన్నింటిలో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పిల్లలను స్కూలుకు పంపిన రోజే డబ్బు ఖాతాలో పడింది. మా పిల్లల చదువుకు భరోసా లభించింది అంటున్నారు తల్లులు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో ఈ పథకం సమర్థంగా అమలవుతోంది. శభాష్ చంద్రబాబు... ధన్యవాదాలు లోకేష్ అంటూ ప్రజలు స్పందిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేస్తున్న ఈ చర్యలు ప్రశంసనీ యమని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మేధావులు పేర్కొన్నారు.

# జాబ్‌మేళాకు విశేష స్పందన




మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, వి.యస్.ఆర్ అండ్ ఎ.ఎమ్ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మార్కాపురం నందు నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈజాబ్ మేళాకు ప్రముఖ కంపెనీ లైన, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టెక్ మహీంద్రా బీపీఓ కంపెనీ, మాస్టర్ మైండ్స్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కంపెనీలకు 159 మంది హాజరుకాగా వారిలో 64 మంది కంపెనీలకు ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్ తెలిపారు. జాబ్ మేళాలో ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ రావి అంకమ్మ చౌదరి మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు నిర్వహించే జాబ్ మేళాను శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా హాజరైన యువత అందరూ వారి వారి విద్యార్హత, వారి అనుభవాన్ని బట్టి ఉద్యోగాలు పొంది మంచి అత్యుత్తమైన స్థానాలు పొందాలని ఇటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్, యంగ్ ప్రొఫెషనల్ స్టాఫ్ సౌగంధి,ఇ.యస్.సి కోఆర్డినేటర్స్ శ్రీకాంత్, రమేష్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వినోద్, గోపి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు సీతారాముల కల్యాణం

## నర్రమారెళ్లలో ప్రారంభమైన మూడు రోజుల తిరునాళ్ల

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నర్రమారెళ్ల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మూడు రోజుల తిరునాళ్లు శుక్రవారం పుణ్యాహవాచనంతో ప్రారంభమయ్యాయి. మొదటిరోజు విఘ్నేశ్వర పూజ, నవగ్రహ ఆరాధన, సూర్య నమస్కారాలు, అరుణ పారాయణం వంటి శాస్త్రోక్త పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయగా, మధ్యాహ్నం అన్నసమారాధనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం పంచపాలక ఆరాధన,



అఖండ జ్యోతి సేవలు వైభవంగా జరిగాయి. రాత్రి ఒంగోలు చెంచు డాన్స్ అకాడమీ సభ్యుల భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. నేడు ఉదయం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. 15న ఆటల పోటీలు, విజేతలకు బహుమతుల ప్రదానం, అనంతరం వనభోజనాలు గుంటుపల్లి చెంచురామయ్య, వసంత దంపతుల చేతుల మీదుగా జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు: తహసీల్దార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో ప్రభుత్వ పశువుల బీడు భూములు ప్రభుత్వ పోరంబోకు భూములు ఆక్రమించుకున్న యెడల అదేవిధంగా కోర్టుస్టే ఉన్న భూములలో ప్రవేశించిన యెడల ఆక్రమణదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంగనగుంట పంచాయతీ వీరనాంచీపురం రెవెన్యూపరిధిలో సర్వేనెంబర్లు 1నందు 370 ఎకరాల 70సెంట్లు,2నందు 26.93సెంట్లు,27 నందు 10.28సెంట్లు, 31నందు 35.80సెంట్లు, 32నందు 28.20సెంట్లు, 58నందు 100ఎకరాల 45సెంట్లు ప్రభుత్వ భూములకు సంభందించి తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు ఆదేశాలమేరకు వీఆర్వో తిరపతయ్య హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలిపిన సర్వేనెంబర్లను ఎవరైనా ఆక్రమించుకుని భూములలో ప్రవేశించిన యెడల చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటుచేసినట్లు వీఆర్వో తెలిపారు. అదేవిధంగా నల్లమడుగుల రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 220 మీద హైకోర్టుస్టే ఇచ్చినందున ఇతరులు ప్రవేశించరాదని ఇటీవల 220సర్వే నెంబర్ భూమిలో కొందరు చెట్లు తొలగించినట్లు ఫిర్యాదులు రావడంతో వెంటనే స్థానిక వీఆర్వోను వివారించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటుకు తహశీల్దార్ ఆదేశించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లును హెచ్చరికబోర్డులపై సంప్రదించగా నల్లమడుగుల, వెంగనగుంట పంచాయతీ వీరనాంజీపురం రెవెన్యూ పరిధిలో ఆయాగ్రామాలకు చెందిన కొందరు ఆక్రమించుకుని భూములు సాగుచేయడానికి ప్రయత్నిస్తున్నట్లు గ్రామస్థులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: మండలంలోని హస్నాబాద్ మండల పరిషత్ మోడల్‌స్కూల్ నందు పిల్లలకు స్కూల్ యూనిఫాం బ్యాగులను పంపిణీ చేసి తల్లికి వందనం ప్రతి పిల్లవాడి తల్లి అకౌంట్లో డబ్బులు పడినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు పిల్లలు తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలు రాష్ట్రంలో ఉన్న పిల్లలందరి భవిష్యత్తుకు చంద్రబాబు బాసటగా నిలిచారని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు ఇప్పుడు చంద్రబాబు కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో నడిపిస్తున్నారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య స్కూలు హెడ్మాస్టర్ రత్నప్రసాదు టీచర్ లక్ష్మి ప్రసన్న, టిడిపి నాయకులు రమణయ్య, చిన్న ఆవులయ్య, చిన్న రోశయ్య, గంగరాజు, రోశయ్య, వై.బాబు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ జిల్లా దొంగ అరెస్టు



పంగులూరు, మేజర్‌న్యూస్: అద్దె ఇల్లు కావాలనే పేరుతో వచ్చి భార్యాభర్తలకు మత్తుమందు ఇచ్చి బంగారు చైన్ ను దొంగిలించిన దొంగను అరెస్ట్ చేశామని, ఆ బంగారు చైన్‌ను సొంతదారులకు అప్పగించినట్లు రేణింగవరం ఎస్సై వినోద్ బాబు శుక్రవారం సాయంత్రం తెలిపారు. మండలంలోని బూదవాడ గ్రామానికి చెందిన వజ్రాల కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, సిమెంట్ ఫ్యాక్టరీ రోడ్డు భోగిల్లు వడ్డేశ్వరం కు చెందిన పబ్బరాజు రంగారావు కుమారుడు వెంకట యుగంధర్ గత నెల 18వ తేదీన మండలంలోని బుధవాడ గ్రామానికి వచ్చి వజ్రాల కృష్ణారెడ్డి ని అద్దె ఇల్లు కావాలని అడిగాడు. గ్రామంలోని హనుమారెడ్డికి చెందిన ఇంటిని అద్దెకు ఇప్పించారు. గత నెల 18వ తేదీ రాత్రి 7:00 సమయంలో అన్నవరం ప్రసాదం అని మత్తుమందు కలిపిన ప్రసాదమును కృష్ణారెడ్డికి, అతని భార్యకు ఇవ్వగా వారు చిన్న కొద్దిసేపటికే స్పృహ కోల్పోయారు. వెంటనే యుగంధర్ కృష్ణారెడ్డి భార్య మెడలోని బంగారు చేనును దొంగిలించుకుని పారిపోయాడు. ఈ మేరకు రేణింగవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై వినోద్ బాబు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముద్దాయి సమాచారం తెలుసుకొని మంగళగిరి బస్టాండ్ వద్ద ముద్దాయిని అరెస్ట్ చేశారు. ముద్దాయి యుగంధర్ వద్ద నుండి దొంగిలించిన బంగారు చైన్ ను స్వాధీనం చేసుకొని, శుక్రవారం కృష్ణారెడ్డికి రికవరీ చేసినట్టు ఎస్సై వినోద్ బాబు తెలిపారు. ముద్దాయిని అద్దంకి కోర్టుకు తరలించినట్లు తెలిపారు.



# నూతన తహశీల్దార్ అశోక్‌కుమార్‌ను కలిసిన టిడిపి నాయకులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండల నూతన తహసీల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దోర్నాల టిడిపి నాయకులు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్న వెంకటేశ్వర్లు(చంటి), ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదుసుమల్లి మురళి,దేసు నాగేంద్రబాబు, కటికల దానం, నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన టిఎన్‌టియుసి నాయకులు



మండల తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సిహెచ్ అశోక్‌కుమార్‌రెడ్డిని టిడిపి నాయకులు ఒంగోలు పార్లమెంట్ టిఎన్‌టియుసి ప్రధానకార్యదర్శి ఈదర మల్లయ్య, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ పబ్బతి సుబ్బారావులు మర్యాద పూర్వకంగా కలిసి పూలదండ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి నాయకులు చల్ల వెంకటేశ్వర్లు, రామ్‌శెట్టి కృష్ణ, రమేష్, చలపతి శుభాకాంక్షలు తెలియజేశారు. తహసిల్దార్‌తో వారు మాట్లాడుతూ మండలంలో రైతులకు భూమి సమస్యలు ఉన్న రైతులకు పరిష్కారం చేసి రైతుల మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు.

# మండల వ్యవసాయ అధికారిణిగా పి.జ్యోత్స్నదేవిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన వ్యవసాయ అధికారిగా శుక్రవారం పి.జ్యోత్స్న దేవిక ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు, కనిగిరి వ్యవసాయ అధికారిగా పనిచేస్తూ బదిలీపై తర్లుపాడు మండల వ్యవసాయ అధికారిణిగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన టి.వెంకటేశ్వర్లు దర్శిలోని ఏడి ఆఫీస్‌కు టెక్నికల్ ఏఓగా బదిలీపై వెళ్లడంతో ఏర్పడిన ఖాళీలో ఆమె నియామకం అయ్యారు. ఈ సందర్భంగా పి.జోష్నదేవి మాట్లాడుతూ వ్యవసాయదారులకు సహాయ సహకారాలు అందిస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానని, రైతులకు ఆధునిక వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు, ప్రభుత్వ పథకాలు అందేటట్లు చూస్తానని తెలిపారు.

# ఉప ఖజానా అధికారిగా సుబ్బారావు బాధ్యతలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా ఖజానా కార్యాలయం నుండి మార్కాపురం ఉప ఖజానా అధికారిగా యం.వి.సుబ్బారావు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పెన్షనర్స్ సంఘ సభ్యులు రావుల బాపయ్య, పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి తదితరులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నూరు శాతం చేరుకోవాలి: కలెక్టర్





సూర్య ప్రతినిధి బాపట్ల: ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు 2025-26 ఆర్థిక సంవత్సరములో విస్తృతంగా రుణాలు ఇవ్వాలని వార్షిక ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. గత సంవత్సరంలో రైతులకు ఒక లక్ష సీసీఆర్సి కార్డు లు జారీ చేయగా, అందులో కేవలం 23 వేల మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు తెలిపారు. ఈ సంవత్సరం లక్ష సీసీఆర్ సి కార్డుల మంజూరుకు లక్ష్యాలను నిర్దేశించారని, అందులో ఇప్పటివరకు 3,800కార్డులు జారీ చేయడమైనదని ఆయన తెలిపారు. పాత సిసి ఆర్సి కార్డులను రెన్యువల్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు, సిసిఆర్సి కార్డు దారులకు 25-26 ఆర్థిక సంవత్సరంలో 200 కోట్లు రుణాలు ఇవ్వాలని, బ్యాంకు బ్రాంచీల ప్రకారం లక్ష్యాలను నిర్దేశించాలని జిల్లా కలెక్టర్ ఎల్డీఎంకు సూచించారు. పి యం సూర్యఘర్ పథకం అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో చొరవ చూపిస్తున్నారని, ఆ ప్రకారంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి బ్యాంకులు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ఈ పథకంలో స్వయం సహాయక గ్రూపు సభ్యులను చేర్చడమైనదని ఆయన తెలిపారు. ఈ పథకం అమలుకు భారత ప్రభుత్వం 78వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఎస్ఎస్జి సభ్యుల గృహానికి 3యూనిట్లు స్థాపనకు నిర్దేశించడమైనదని, అందుకుగాను ప్రతి సభ్యునికి 78 వేలు సబ్సిడీ కింద వస్తుందని ఆయన తెలిపారు. దరఖాస్తుదారుడు వెండర్ను నిర్దేశించిన తర్వాత బ్యాంకులకు దరఖాస్తులు వస్తాయని, వాటికి వెంటనే లోన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు తెలిపారు. బ్యాంకులలో డిపాజిట్ మొత్తాలను జమచేయుటకు డిఆర్డిఏ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడమైనదని, రుణాలను తిరిగి చెల్లించుటలో డిఆర్డిఏ శాఖ బ్యాంకులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రుణాల కొరకు బ్యాంకులకు లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. బ్యాంకుల వారీగా లక్ష్యాలను పూర్తి చేయకపోవుటకు గల కారణాలను ఆయన ఆరా తీశారు. జిల్లాలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్ ఒకటే ఉన్నదని, అది ప్రైవేట్ బ్యాంకు కాదని ప్రభుత్వరంగ బ్యాంక్ అని ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ మహారాష్ట్ర బ్యాంక్ మేనేజర్కు సూచించారు. జిల్లాకు 36 కిసాన్ డ్రోన్ యూనిట్లను లక్ష్యంగా ఇచ్చారని ఆయన తెలిపారు. ఒక్కొక్క యూనిట్కు సుమారు 12 లక్షల ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. అందులో 50 శాతం లబ్ధిదారుడు బ్యాంకు కు డిపాజిట్ చేయాలని, 40 శాతం బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని ఆయన తెలిపారు. ఇందుకుగాను వారికి 80 శాతం సబ్సిడీ వస్తుందని ఆయన తెలిపారు. 36 యూనిట్ల గాను 33 యూనిట్లకు బ్యాంకులో అకౌంట్లు ఏర్పాటు చేశారని, అందులో 15 అకౌంట్లకు లబ్ధిదారులు చెల్లించాల్సిన మొత్తం డిపాజిట్ చెల్లించారని, మిగిలిన 18 యూనిట్లకు సంబంధించి ఇన్ ప్రిన్సిపల్ మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. తద్వారా లబ్ధిదారుడు డిపాజిట్ మొత్తం డిపాజిట్ చేయడానికి ఆసక్తి చూపుతారని ఆయన అన్నారు. డ్రోన్ యొక్క ఉపయోగాలు, పనితీరు పై వ్యవసాయ శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో ఒక లక్ష 60 వేల మంది రైతులు ఉన్నారన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం కింద కౌలు రైతులను పంట బీమా చేయించాలని, బీమా వలన కలిగే ప్రయోజనాలను వివరించి వారికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద, బడుగు ప్రజలను అభివృద్ధిలోకి తీసుకుని వచ్చే విధంగా పి4 కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో అట్టడుగును ఉన్న 10శాతం అత్యంత నిరుపేదలను ఆర్టిజిఎస్ ద్వారా తెలుసుకొని, వారిని బంగారు కుటుంబాలుగా పిలుస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో 62 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని ఆయన అన్నారు. 5వేల మంది మార్గదర్శకులకు ఈ బంగారు కుటుంబాల వివరాలను అందజేసి వారి అభివృద్ధికి దోహదం పడుతున్నామని ఆయన తెలిపారు. ఇందులో జిల్లా అధికారులను మార్గదర్శకులుగా చేర్చడమైనదని, బ్యాంకు అధికారులు కూడా ఇందులో భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున నిరుపేదల జీవనోపాధి పెంచడానికి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, చేనేతలకు ముద్ర రుణాలు,గేదెల బీమా కొరకు,పశుబీమా పథకం అమలుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉత్పత్తి రంగాల అభివృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలను కలిపి 7.51 లక్షల మందికి రుణాలు ఇచ్చి ఆయా ఉత్పత్తులు పెంచుకోవడానికి రూ. 15 వేల 820 కోట్లు రుణాలు ఇవ్వాలని వార్షిక ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 13 వేల 444 కోట్ల వార్షిక లక్ష్యానికి 16 వేల 603 కోట్ల రుణం మంజూరు చేసినట్లు బ్యాంకర్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, నాబార్డ్ డిడిఎం రవికుమార్, ఆర్బిఐ ఎల్డిఓ నవీన్ బాబు, యూనియన్ బ్యాంక్ రీజనల్ అధికారి మాధురి, ఎల్ డి ఎం శివకృష్ణ,వివిధ బ్రాంచీల బ్యాంకు మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.





# బ్రహ్మోత్సవాల్లో పటిష్ట పోలీసు బందోబస్తు

**- లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ ఏఆర్ దామోదర్ -**



సింగరాయకొండ, మేజర్న్యూస్: పాత సింగరాయకొండ శ్రీ వరాహా లక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం కళ్యాణోత్సవం, రథోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా ఎస్పీ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయపరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లను భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయం, రథం వద్ద భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమానస్పద కదలికలు, వ్యక్తులపై నిఘా ఉంచి తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా పట్టిష్టమైన బందోబస్తు నడుమ ప్రశాంతంగా భక్తులు దర్శనం జరిగేలా చూడాలని, పార్కింగ్, ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని, డ్రోన్, సీసీ కెమెరాల నిఘాతో ఉంచాలని, బ్రహ్మోత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, రథోత్సవం జరిగే సమయంలో ఎలాంటి తోపులాట్లు, అవాంతరాలు జరగకుండా రథోత్సవం విజయవంతంగా ముగిసేలా సమన్వయం, సమయస్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి ఎస్పీ సూచించారు. ఈ బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టాలైన కళ్యాణోత్సవం, రథోత్సవం ప్రశాంతంగా నిర్వహించేందుకు తగు సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎస్పీ వెంట సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండురంగారావు, సింగరాయకొండ ఎస్సై మహేంద్ర, సిబ్బంది ఉన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వైసిపి కార్యకర్తను పరామర్శించిన నాయకులు



పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని చందలూరు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త నాయిపాము రాజేష్ను శుక్రవారం అద్దంకి నియోజకవర్గ వైఎస్ ఆర్సీపీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి సోదరుడు వైఎస్ ఆర్సీపీ నాయకులు నరసింహారెడ్డి పరామర్శించారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని అన్నారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రాజేష్కు అండగా ఉంటామని అన్నారు. వీరి వెంట పంగులూరు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ రావూరి శ్రీనివాసరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

**- చందోలు ఎస్ఐ వెంకటశివకుమార్ -**



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా సెంటర్ నందు వాహనాలను తనిఖీ చేసిన చందోలు ఎస్సై వెంకట శివకుమార్ వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటోడ్రైవర్లకు తెలియజేశారు. అతని వెంట ఇబ్బంది ఉన్నారు.

# బికెఎమ్‌యు విస్తృత కార్యవర్గ సమావేశం




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు బాపట్ల జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా వేటగిరి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల విస్తృత కార్యవర్గ సమావేశానికి పమిడిబోయిన రామాంజనేయులు అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దశలవారీగా ఉద్యమాలు నిర్వహించాలని బాపట్ల జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణాన్ని బలోపేతం చేయాలని పేదవారికి కష్టపడి జీవించే వారికి అండదండగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ముందుండి ఉద్యమించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కార్మికులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని, చట్టంలో ఉన్నది ఉన్నట్టుగా అమలు చేయకుండా వారి స్వప్రయోజనాల కోసం ఉపాధిహామీ చట్టాన్ని నీరుగారుస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబట్టారు. ఈ సందర్భంగా బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేటగిరి శ్రీనివాసులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ముత్తిరెడ్డి శ్రీనివాస్, జల్దీ రత్నకుమారి, పొట్లూరి అంకమ్మరావు, మాదాల ఎల్లమందయ్య, ఏసుబాబు,సరోజినీ, తన్నీరు ర్యాన్, దోనెపూడి రవి తదితరులు పాల్గొన్నారు.



## వేణుకు శ్రద్ధాంజలి ఘటించిన హిందూ చైతన్యవేదిక

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ భజన గురువులు కీర్తిశేషులు కొండపాటూరి వేణు శ్రద్ధాంజలి సభ ఈనెల 12న గురువారం రాత్రి 7 గంటలకు బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో వారి ఇంటి వద్ద జరిగింది. కార్యక్రమం లో ముందుగా వేణు చిత్ర పటానికి పూల మాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2015 లో సమరత సేవ ఫౌండేషన్ ప్రారంభించినప్పటినుండి నేను మండల ధర్మ ప్రచారక్ గా పనిచేసినప్పుడు, భజన గురువుగా, సహకన్వీనర్ గా సేవలు అందించి, అన్ని గ్రామాలలో భజన బృందాలు తయారు చేసి,హిందూ ధర్మం అభివృద్ధికి కృషి చేశారని ఆయన భక్తిశ్రద్ధలు, పనిలో నిబద్ధత ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులుగు వెంకటేశ్వర రెడ్డి,మల్లెల కోటేశ్వరరావు, గోగినేని భారతీదేవి,భజన బృందాల సభ్యులు పాల్గొన్నారు. తదనంతరం భజన వీనుల విందుగా జరిగింది.



## విద్యా కిట్లు అందజేత

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్ అయిన యూనిఫామ్,బుక్స్ ,బ్యాగ్, బూట్లును గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం జ్యోతి,స్కూల్ చైర్మన్ ఓటికొండ కొండలమ్మ ,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నడిమి కాల్వకు మరమ్మతులు నిర్వహించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని కర్లపాలెం ,చింతాయపాలెం, నక్కలవారిపాలెం,గణపవరం, పెదపులుగువారిపాలెం గ్రామాల పొలాల గుండా సముద్రంలోకి పొలాల మురుగునీరు వెల్లుతుందన్నారు. గత 6 సంవత్సరాల నుంచి మరమ్మతులు నోచుకోకపోవడంతో గుర్రపు డెక్క,జమ్ము, తుమ్మ చెట్లు,ఢిల్లీ పవర్ ,తడిచెట్లతో డ్రైనేజీ కాల్వ నిండిపోయింది. కాల్వ పారుదల లేక కొద్దిపాటి వర్షానికి సైతం నెలల తరబడి వర్షపు నీరు నిల్వ ఉండి ప్రతి సంవత్సరం సుమారు 4 వేలు ఎకరాలు ముంపునకు గుర్రై దిగుబడులు తగ్గడం,బారి వర్షాలు కురిస్తే పంట నష్ట పోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ,అధికారులు స్పందించి నడిమి మురుగు కాల్వకు మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు



## యోగా గురువు శైలజకు పుస్తక బహుకరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సమగ్ర యోగ ఉచిత శిక్షణా కేంద్రం 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యోగా గురువు దూళిపాళ్ల శైలజాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అభినందించారు. బాపట్ల పట్టణం భీమా వారి పాలెం ఆక్స్ఫర్డ్ స్కూల్ ఆవరణలో గత 12 సంవత్సరా లుగా పట్టణ ప్రజలకు ఉచితంగా యోగ శిక్షణ అందిస్తూ 13వ సంవత్సరంలోకి దిగ్విజయంగా అడుగుపెడుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని యోగా నిర్వహించే సమగ్ర యోగా శిక్షణ బృందానికి శుభాకాంక్షలు తెలియ జేశారు రాష్ట్ర మాజీ సైనిక్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాండ్రా సాంబశివరావు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోనే ప్రసిద్ధ యోగా గురువుగా పేరుగాంచిన దూళి పాళ్ల శైలజ సమగ్ర యోగ శిక్షణ నిర్విరా మంగా బాపట్ల పరిసర ప్రాంతాల ప్రజలకు నిస్వార్థంగా శిక్షణను 12 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. గురువు శైలజాకు యోగా అభ్యసిస్తున్న ప్రజలకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ ప్రముఖ సమాజ సంస్కర్త భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని యోగా శిక్షణ ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ వికసిద్భారత్ లక్ష్యంగా యోగాంధ్రతో అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు, యోగా గురువు శైలజా తాండ్ర సాంబశివరావును సన్మానించారు. యోగా శిక్షణ పొందుతున్న మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

## కావూరు కృష్ణారెడ్డికి సన్మానం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా బీహార్లో జరిగిన కబాడీ లో రాష్ట్రానికి కాంస్య పథకం, మచిలీపట్నంలో జరిగిన కబాడీ పోటీలలో ఆంధ్ర జట్టుకు బంగారు పథకం సాధించిన బాపట్ల క్రీడాకారుడు కావూరి కృష్ణారెడ్డికి శుక్రవారం బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాల క్రీడా మైదాన ప్రాంగణంలో జిల్లా క్రీడా కమిటీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మే నెలలో బీహార్ రాష్ట్రంలో నిర్వహించిన బీచ్ కబాడీ కే లో ఇండియా పోటీలలో అత్యుత్తమ క్రీడా నైపుణ్యం కనపర్చి ఆంధ్ర రాష్ట్రానికి సాంశ పథకం సాధించాడు. ఈనెల ఐదు నుండి ఎనిమిదో తేదీ వరకు మచిలీపట్నం బీచ్ లో నిర్వహించిన 12వ నేషనల్ బీచ్ కబాడీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించి ఆంధ్ర రాష్ట్రానికి ప్రథమ స్థానం అందించి బంగారు పతకం సాధించిన సందర్భంగా జిల్లా క్రీడా కమిటీ సెక్రెటరీ మంతెన సుబ్బరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పురుషుల క్రీడా క్యాంపు నిర్వహించిన రిటైర్డ్ పిడి ప్రసాద్ రావు, మహిళా క్యాంపు నిర్వహించిన సంగీత ప్రసాద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కత్తి శ్రీనివాసరావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ మరక సాయికుమార్, షాప్ కోచ్ శైలజ, పిడి రవి, సీనియర్ క్రీడాకారులు తిరుమల శెట్టి సాంబశివరావు, పూల నాగులు బాపట్ల కబాడీ క్లబ్ మెంబర్స్ అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం టౌన్ సెక్షన్‌లోని 33/11 కెవి వేటపాలెం ఉపకేంద్రం నందు విద్యుత్ మరమ్మత్తులు జరుగుటచే శనివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, వేటపాలెం, దేశాయిపేట పంచాయతీ గ్రామ ప్రజలు సహకరించవలసిందిగా వి.భాస్కరరావు విద్యుత్ (ఏఈ) తెలిపారు.

## జిల్లా అగ్నిమాపక అధికారిగా కె.వినయ్‌కుమార్



సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లా విపత్తు ప్రతిస్పందన అగ్నిమాపక అధికారి గా కే వినయ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణ జిల్లా అధికారిగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో బాపట్లకు వచ్చారు. పూర్వపు అధికారి సి మాధవ నాయుడు సొంత జిల్లా సత్యసాయి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది నూతన జిల్లా అధికారిని మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

### అగ్నిమాపక అధికారిగా గంటా రామసిద్ధార్థ



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల ఫైర్ స్టేషన్ అధికారి గా గంటా రామ సిద్ధార్థ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కావలి ఫైర్ స్టేషన్ అధికారిగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల లో బాపట్లకు వచ్చారు. పూర్వపు ఫైర్ స్టేషన్ అధికారి వై వెంకటేశ్వరరావు రేపల్లెకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది సిద్ధార్థ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు భట్టిప్రోలులో విద్యుత్తుకు అంతరాయం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్‌కు సంబంధించి పలు గ్రామాల పరిధిలో శని వారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని భట్టిప్రోలు సబ్ స్టేషన్ ఏఈ యం శాంతకుమారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్బేషన్ పరిధిలో చేపట్టనున్న మరమ్మత్తుల దృష్ట్యా ఉదయంగం 8 ల నుండి మధ్యాహ్నం గం 12 ల వరకు భట్టిప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో ని వెల్లటూరు,భట్టిప్రోలు, అద్దేపల్లి,ఐలవరం, సూరేపల్లి,వేమవరం, కోనేటి పురం,పడమటి పారిపాలెం,తాతావారి పాలెం,పల్లెకోన,ఆళ్ళమూడి, రాచూరు,జంపని వారి పాలెం,గ్రామాలలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు. ఈఅంతరాయన్ని,అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా ఆమె కోరారు.

## ఈకెవైసిపై రైతులకు అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల-3 రైతు సేవా కేంద్రానికి మండల వ్యవసాయ అధికారి తనిఖీ చేసి అన్నదాత సుఖీభవ పథకం ఈ కేవైసి గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. అలాగే మండలంలోని రైతులందరు రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్ళి ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ తెలిపారు. ప్రభుత్వం రైతులకు వ్యవసాయంలో పెట్టు బడి సాయం కొరకు ఈ పథకం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతా నందు నగదు జమ చేయడం జరుగుతుంది. కాబట్టి రైతులు తమ ఆధార్ కార్డు తీసుకొని రైతు సేవా కేంద్రాలలో ఈ కేవైసీ చేపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్తు నిలిపివేత

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విద్యుత్ మరమ్మత్తులు వల్ల సంతనూతలపాడు మండలంలోని పేర్నమిట్ట, ఏండ్లూర్, మైనంపాడు, చలప్పాలెం, గ్రామాలకు ఈనెల 14న శనివారం ఉదయం 7 నుండి మధ్యాహ్నం 12 గంటలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని ఒంగోలు రూరల్ ట్రాన్స్కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు దీనిని గుర్తించవలసిందిగా ఆయన కోరారు.